తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# "మాస్ హేచరీ తో" "వెంకన పాలెం ."అనుబంధం"





## వేలాది కార్మికులకు స్థానికులకు ఉపాధి
## "విమర్శలు మానండి"
## ." విజ్ఞత చూపండి"
## పాత్రికేయ సమావేశంలో కంపెనీకి మద్దతుగా ఉద్యోగులు స్థానిక గ్రామస్తులు వెల్లడి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20**

మండలంలోని వెంకన పాలెం మాస్ హేచేరి ద్వారా పనిచేస్తున్న దినసరి నెలసరి కూలీలు ఉద్యోగులకు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కంపెనీ కూలీలు స్థానిక గ్రామస్తులు సమైక్యంగా యాజమాన్యానికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా ఈ కంపెనీలో రెండు వేలకు పైగా ఈ ప్రాంత ఇతర ప్రాంత కార్మికులు దినసరి వేతన కూలీలు పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతానికి చెందనిబయట వ్యక్తులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం కంపెనీ ప్రభుత్వ స్థలం ఆక్రమించిందంటూ వ్యతిరేక ప్రచారం చేయడాన్ని వారు ఖండించారు.కూలీల అవసరాల కోసం గుంటల మయంగా ఉన్న స్థలాన్ని శుభ్రం చేసి తాత్కాలిక షెడ్లను నిర్మించుకున్నట్లు వివరించారు.గ్రామస్తులు గ్రామపంచాయతీకి లేని అభ్యంతరం బయట వ్యక్తులకు ఎందుకని వారు ప్రశ్నించారు"కందకు లేని దురద" "కత్తిపీటకు" ఎందుకన్నట్లు వీరి ధోరణి మంచిది కాదన్నారు. కంపెనీపై విమర్శలు మాని విజ్ఞత చూపి కార్మికులకు అండగా నిలవాలని సూచించారు. ఈ సంస్థలో పనిచేస్తున్న కార్మికులు సిబ్బందివెంకన పాలెం గ్రామస్తులు మాస్ హేచరీకి అండగా నిలిచి కంపెనీని కాపాడుకుంటామని ముక్తకంఠంతో పేర్కొన్నారు.మాస్ హేచరీ ఎండి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అవసరాల కోసం తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసుకున్నామని పంచాయతీ అనుమతుల ద్వారా దీనిని క్రమబద్ధం చేసుకొని నిబంధనల ప్రకారం పనులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వెంకన పాలెం గ్రామస్తులు కంపెనీ కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు

# "జీవిత ప్రసాదం""రక్తదానం"






## ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్రప్రసాద్

**నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20**

రక్తదానంతో జీవిత ప్రసాదం జరుగుతుందని ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారుఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా బ్లడ్ బ్యాంక్ నందు సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయడంలో భాగంగా 2026వ సంవత్సరనికి మొదటి విడతగా 56 వ సారి స్వచ్ఛందంగా రాజేంద్రప్రసాద్ రక్త దానము చేశారు. ఈ సందర్భంగా తన సందేశంలో రక్తము యొక్క ఆవశ్యకత రక్తదానము చేయడం వలన కలుగు ప్రయోజనాలను వివరిస్తూ అన్న దానం ఒక పూట ఆకలిని తీరిస్తే రక్తదానం జీవితాన్నే ప్రసాదిస్తుందని ప్రతి ఒక్కరు సంవత్సరంలో నాలుగు సార్లు రక్తము దానము చేయవచ్చు అని, ఒక్కరు చేసే రక్త దానం వలన ముగ్గురి ప్రాణాలుకాపాడవచ్చునని, కృత్రిమంగా రక్తం తయారు చేయలేమని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడుట కొరకు ప్రతి ఒక్కరు రక్తదానం చేస్తూ వారి కుటుంబ సభ్యులను బంధువులను ,స్నేహితులను కూడా ప్రోత్సహించి రక్తదానం చేయుటకు కృషిచేయాలని తెలిపారు . ఈ రక్తదాన శిబిరంలో రాజేంద్రప్రసాద్ గారితో పాటు ఆయన మిత్రువులు, స్పాస్టిక్ సెంటర్ ఫిజియోథెరపీ సిబ్బంది కూడా రక్తదానం చేయడం జరిగింది అనంతరం బ్లడ్ బ్యాంక్ కోఆర్డినేటర్ బయ్య ప్రసాద్ గారు రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రాణాంతక ఎల్ ఈ డీ లైట్ల తొలిగించే డ్రైవ్ నిర్వహించిన సీఐ ఎస్ జయచంద్ర








**రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20**

వాహనదారులు అమర్చుకున్న మిరుమిట్లు గొలిపే లైట్ల ఎల్ ఈ డీ లైట్ల వల్ల కలిగే ప్రాణ నష్టాలను నిరోధించుటకు సీఐ ఎస్ జయచంద్ర పట్టణ ఎన్టీఆర్ కూడలి లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సుమారు 20 కి పైగా వాహన దారులు తమ వాహనాలికి అమర్చుకున్న ఎల్ ఈ డీ లైట్లను తొలగించి, వాహనదారులకు ఎల్ ఈ డీ డాజ్లింగ్ లైట్ల వల్ల కలిగే నష్టాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రిలియంట్ పాఠశాలలో విద్యార్థుల నైపుణ్య ప్రదర్శన

## చిట్టి చిన్నారుల భవితకు బంగారు బాటలు బ్రిలియంట్ యాజమాన్యం

**స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 20**




బాల్యాన్ని సక్రమమైన పద్ధతిలో మలుచుకుంటే బంగారు భవిత సొంతమవుతుందని డోర్నకల్ బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు అన్నారు.శుక్రవారం స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో నర్సరీ, ఎల్ కేజీ ,యూకేజీ , చిన్నారులకు నైపుణ్య ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపల్ అప్సర బేగం, మరియు ఉపాధ్యాయుల శిక్షణతో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు.సరికొత్త విద్యా విధానంలో మెలుకుకలు నేర్పిస్తే చిట్టి చిన్నారుల భవితకు ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యోచ్చని వారు తెలిపారు.

# వైసీపీ జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కృష్ణారెడ్డి సునీల్ రెడ్డి

**కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 20**



కోట మండలం కోట ప్రాంతానికి చెందిన వైసీపీ నేత పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ముఖ్య అనుచరుడు, నమ్మిన బంటు కృష్ణారెడ్డి సునీల్ రెడ్డి ని వైసీపీ అధిష్టానం నెల్లూరు జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించింది. పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ పార్టీ బలోపేతానికి సునీల్ రెడ్డి చేసిన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం పట్ల ఆయన అనుచరులు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి సునీల్ రెడ్డి మాట్లాడుతూ పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.ఆయనకి పదవి రావడానికి కృషిచేసిన పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి కి రుణపడి ఉంటానని తెలిపారు.

# ముత్తుకూరు మండలం బీసీ కాలనీ బూడిద మయం

## -- స్థానికులకు ఇబ్బందులు

**ముత్తుకూరు: (స్వర్ణ సాగరం )**





ముత్తుకూరు మండలం బీసీ కాలనీ పరిసర ప్రాంతంలో రోడ్డుపై భారీగా బూడిద పడటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బూడిదను తరలిస్తున్న టిప్పర్ వాహనం నుండి టన్నుల కొద్దీ బూడిద రోడ్డుమీద పడిపోవడంతో కాలనీ ప్రాంతం మొత్తం బూడిదమయంగా మారింది.రోడ్డుపై బూడిద పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనదారులు జారి పడే ప్రమాదం నెలకొంది.ముఖ్యంగా బీసీ కాలనీ పాఠశాలలు సముదాయం సమీపంలో బూడిద వ్యాపించడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తరగతులకు హాజరయ్యే విద్యార్థులు దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడినట్లు స్థానికులు తెలిపారు.సమస్యపై సమాచారం అందుకున్న వెంటనే అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్మికులను రంగంలోకి దించి రోడ్డుపై పేరుకుపోయిన బూడిదను తొలగించే పనులు చేపట్టారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంతో రాకపోకలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకున్నాయి.సమస్య తెలిసిన వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకున్న అధికారులను స్థానికులు అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# లేఔట్ల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు క్షేత్రస్థాయి శిక్షణ....



**ఏర్పేడు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20**

గ్రామపంచాయతీ స్థాయిలో లేఔట్ల నిర్వహణ, అనధికార లేఔట్ల నియంత్రణ, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్స్‌పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏర్పేడు మండలం డిప్యూటీ ఎంపీడీవో రమణ పర్యవేక్షణలో చిత్తూరు జిల్లాకు చెందిన 75 మంది గ్రేడ్--4, గ్రేడ్--5 పంచాయతీ కార్యదర్శులు అంజిమేడు గ్రామపంచాయతీని క్షేత్రస్థాయిలో సందర్శించారు.విస్తరణ శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణలో భాగంగా ఈ పర్యటన జరిగింది.లేఔట్లకు అనుమతుల విధానం, డిజిటలీకరణ, ఝ్రా, ఖీ్రా, ాణజజ అంశాలపై అవగాహన కల్పించారు.అనధికార లేఔట్లపై చర్యలు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్, పచ్చదనం, పార్కుల నిర్వహణపై వివరించారు.+ా మీా 275, 188, 03 నిబంధనలను వివరించారు.గ్రామపంచాయతీ చట్టం--1994 ప్రకారం బిల్డింగ్ అప్రూవల్స్ విధానాన్ని చర్చించారు.ఫ్యాకల్టీ సభ్యులు అమర్నాథ్, మధుసూదన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.క్షేత్రస్థాయి అనుభవం ద్వారా నైపుణ్య పరిపాలన సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన తిరుపతి జిల్లా పంచాయతీ అధికారిణి సుశీల దేవి కి ప్రిన్సిపాల్ విద్యారామ కి కృతజ్ఞతలు తెలిపారు.

# "తంబలుపెరికారు""పంటలు ముంచారు"

## రెడ్డి మాను తూము రైతుల ఆందోళన

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20**



అర్ధరాత్రి పారుదల కాలువ లోని తంబలుపెరికి పోవడానికి దారి లేకుండా చేశారనిమండలంలోని కోడూరు గ్రామంలో రెడ్డి మాను తూము కింద గల సాగు చేసుకుంటున్న రైతులు శుక్రవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాదిగా ఈ కాలువ కింద తంబలు ఏర్పాటు చేసుకొని పొలాలకు సాగునీరు పారించుకుంటున్నామని తెలిపారు. ఈ కాలువతో సంబంధంలేని ఓ రైతు తంబలు తీసివేయాలని గొడవ చేశారని దానికి తాము కోతల తర్వాత పెద్ద తంబలు వేస్తామని చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ అధికారులు కూడా పరిశీలించారని తెలిపారు. గురువారం అర్ధరాత్రి జెసిబి తో కాలువకుండా వేసిన తంబలను దౌర్జన్యంగా పెరికేసారని దీనివల్ల కోతకు వచ్చిన 150 ఎకరాల పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు వారు పేర్కొన్నారు ఈ చర్యలను రైతులు తీవ్రంగా ఖండించారు ఈ విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలిపారుద

తోటపల్లెలో

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

## గ్రామోత్సవ ఊరేగింపులోహనుమత్ భక్తజనసమ్మోహనం

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 20**





గ్రామంలోశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం ప్రతి ష్టించాలన్న విశ్వాసంతో దైవ భక్తులువివాదరహితులు మాజీ సర్పంచ్ కోసూరు నారాయణ తలపెట్టిన కోరిక నెరవేర్చు కోవడం ద్వారా తన భక్తిని చాటుకున్నారు.శుక్రవారం శ్రీ ఆంజనేయ స్వామివిగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి నైవేద్యాలుహారతులు అందించి మేళతాళాలతో అంగరం గవైభవంగాశ్రీ ఆంజనేయ స్మరణతో విగ్రహాన్ని ప్రతిష్టించారు40 సంవత్సరాల క్రితం మంగళ దొరువులో మట్టి ఎత్తుతుండగా బయటపడిన ఆంజనేయ విగ్రహాన్నిపెట్టేందుకు వసతులు లేకపోవడంతో దానిని దొరువులో వేశారనిఆనాటి నుంచి తన తండ్రి కోరిక మేరకు ఆంజనేయ స్వామి కొరకు చిన్న దేవాలయం కట్టాలన్న ఆశయం ఈనాటికి నెరవేరినట్లు నారాయణ తెలిపారుఈ విగ్రహ ప్రతిష్ట లో తనకు సహకరించిన గ్రామస్తులకు బంధుమిత్రులకుశ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# సరస్వతి దేవి పూజా కార్యక్రమం ఈనెల 26న

**ముత్తుకూరు.. (స్వర్ణ సాగరం)**



మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఈనెల 26వ తేదీన సరస్వతి దేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం తెలిపారు. పదో తరగతి విద్యార్థులు ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. విద్యార్థులు విద్యాభివృద్ధి కోసం, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరుకావాలని ఆయన కోరారు.

swarna sagaram_Swarna sagaram.qxd 2/20/2026 11:23 PM Page 3



# కాకతీయ కమ్మ నిత్య అన్నదానం భవన్ ప్రారంభోత్సవం





## ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీప వెంకట్



**కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20**

కమ్మవారి నిత్య అన్నదాన భవన్ ప్రారంభోత్సవం. కాణిపాకంలో కాకతీయ కమ్మ నిత్య అన్నదానం భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి కుమార్తె మరియు స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీప వెంకట్ , చిత్తూరు ఎం.పీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , మరియు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ , రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, కాణిపాకం ద్రితి కన్వర్షన్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన ఆత్మీయ అభినందన సమావేశం నందు పాల్గొన్న ముఖ్య అతిథులు, వేలాదిగా తరలివచ్చిన కమ్మ వంశస్థులు, ముఖ్య నాయకులకు, దాతలకు, కాణిపాకం కాకతీయ కమ్మ నిత్య అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఐరాల మండలం మండల అధ్యక్షుడు గంగారావు హరిబాబునాయుడు, కాణిపాకం దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, రాష్ట్ర కమ్మ సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ, పారిశ్రామికవేత్తలు రాజేంద్రనాయుడు, ఈశ్వర్ నాయుడు, చంద్ర ప్రకాష్, అరుణాచలం, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నాగరాజు నాయుడు, కాణిపాకం కమ్మ సంఘం నాయకులు మధుసూదన్ రావు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎం పైపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం కాణిపాకం ఎస్ఐ నరసింహులు యాదవ్



**ఐరాల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20**

ఐరాల మండలంలో కాణిపాకం పోలీస్ స్టేషన్ లిమిట్స్ ఎంపైపల్లి గ్రామంలో ఎస్పీ తుషార డ్యూడీ ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించిన కాణిపాకం ఎస్సై నరసింహులు యాదవ్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ నాయుడు కానిస్టేబుల్ ఢిల్లీ ప్రసాద్. కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ కొత్త వ్యక్తులు ఎవరైనా కనపట్టాల తెలియజేయాలని తెలియజేశారు పలు సూచనలు సలహాలు తెలియజేశారు.

# గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి



**కాణిపాకం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20**

గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెళ్ల బ్రహ్మం చౌదరి , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

# దగ్గు మళ్ళ ప్రసాద్ రావు ని కలిసిన సోమశేఖర్ నాయుడు

**ఐరాల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 20:**



చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ని కలిసిన మోతుకూరి సోమశేఖర్ నాయుడు. పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ని చిత్తూరు ఎంపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు తదితరులు ఉన్నారు.

# రమణీయం.. వెంకన్న రథోత్సవం..

## రథం లాగేందుకు పోటీ పడ్డ భక్తులు.

## గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు..



**స్వర్ణ సాగరం, బుచ్చిరెడ్డిపాలెం :**

రామకృష్ణ నగర్ లో వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లకు రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణ చేసి రథంపై కొలువు తీర్చి బుచ్చి పురవీధులలో రథం పై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని రథం లాగేందుకు పోటీపడ్డారు. ఆలయ సిబ్బంది, సీఐ. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# విద్యార్థుల అద్భుత ప్రతిభా ప్రదర్శన

## – వావ్ "బ్రిలియంట్" విద్యార్థులు

## – తల్లిదండ్రుల ప్రశంసలు



**స్వర్ణ సాగరం డోర్నకల్ ఫిబ్రవరి 20:**

చిన్నప్పటి నుంచి విద్యపై పట్టు సాధించడం ఎంతో అవసరమని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.శుక్రవారం స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో వండర్ కిడ్స్ ప్రతిభ ప్రదర్శన జరిపారు.కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు,ప్రిన్సిపల్ అప్సర చిన్నారుల ప్రతిభను పరిశీలించారు.తల్లిదండ్రుల సమక్షంలో ఉపాధ్యాయులు అడిగిన ప్రతి అంశంపై చక్కని సమాధానాలు చెప్పారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు,దేశ,విదేశాల రాజధానులు,ప్రత్యేక ప్రదేశాల గుర్తింపు విశ్లేషణాత్మక వివరణ చిన్నారులు వెల్లడిస్తుంటే తల్లిదండ్రులు సంబుర పడ్డారు.అదేవిధంగా పలువురు తల్లిదండ్రులు జాతీయ, అంతర్జాతీయ ప్రశ్నలు సంధించారు.పిల్లలుఅత్యంత వేగంగా సమాధానాలు చెప్పారు. ఉపాధ్యాయులకు,యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కుమారుడు పుట్టినరోజు సందర్భంగా 10 క్వింటాల కూరగాయల పంపిణీ



**స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 20**

డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని ఆరో వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు సునీత శ్రీనివాస్ ల కుమారుడు సాయికుమార్, అమెరికాలో పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా శుక్రవారం పది క్వింట్టాల కూరగాయలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్ బాబు,చేతుల మీదగా స్థానిక కాలనీ వాసులకు కూరగాయలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయికుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్పుల రాము, భూక్యా నంద మామిడి విక్రం, శేఖర్, రమేష్, తదితరులు ఉన్నారు

# వాకాడులో ఘనంగా జనార్దన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**స్వర్ణసాగరం, వాకాడు :**



దివంగతనేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 91వ జయంతిని శుక్రవారం వాకాడు కేంద్రంలోని బాలకృష్ణారెడ్డి సేవక్షేత్రం ప్రాంగణంలో ఆయన కుమారుడు, వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేకునుకట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా, రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనార్దన్ రెడ్డి ప్రైవేట్, స్వయం–ఆర్థిక ఇంజనీరింగ్, వైద్య కళాశాలలను ప్రవేశపెట్టడం, ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ ప్రొఫెషనల్ విద్యను గణనీయంగా విస్తరించడం వలన ఎంతోమంది విద్యార్థులు విద్యావంతులు గా ఎదిగారని తెలిపారు. వైసీపీ పార్టీ కౌన్సిల్ సభ్యులు కొడవలూరు భక్తవ్సలరెడ్డి మాట్లాడుతూ, నేదురుమల్లి జనార్ధన రెడ్డి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకుడు, డిసెంబర్ 1990 నుండి అక్టోబర్ 1992 వరకు ఆంధ్రప్రదే రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశాడని ప్రైవేట్ ప్రొఫెషనల్ విద్యను ప్రారంభించడానికి, తీవ్రమైన మత అల్లర్ల సమయంలో స్థిరత్వాన్ని తీసుకురావడానికి ఎంతో కృషి చేసారని ఐదు దశాబ్దాల రాజకీయ అనుభవజ్ఞుడైన ఆయన బహుళ–కాల ఎంపీ, ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశాడని హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో శ్రీ రాజీవ్ గాంధీ టెక్నాలజీ పార్క్‌కు పునాది వేశారని ఈ సందర్భంగా "డీల్ మేకర్" గా కాంగ్రెస్ పార్టీకి విధేయుడైన ఆచరణాత్మక రాజకీయ నాయకుడిగా ప్రసిద్ధి చెందారని , ముఖ్యమంత్రిగా పదవీకాలానికి ముందు వివిధ రాష్ట్ర మంత్రిత్వ శాఖ పదవులను అధిరోహించి రాజ్యసభ సభ్యుడిగా పదవిలో ఉన్నప్పుడు కాలం చేసారని అయన కాలం చేసారని తెలిపారు.కార్యక్రమంలో కోట వాకాడు చిట్టమూరు మండలాల నాయకులు, కార్యకర్తలు నేదురుమల్లి అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఎస్ఐల బదిలీ

**స్వర్ణసాగరం,సూళ్లూరుపేట ఫిబ్రవరి 20 :**



పోలీస్ అధికారుల సాధారణ బదిలీల్లో భాగంగా ఎస్పీ కార్యాలయం నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ.సూళ్లూరుపేట ఎస్సై వి.బ్రహ్మానాయుడు నాయుడుపేటకు,దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ సూళ్లూరుపేటకు బదిలీ అయ్యారు.తిరుపతి జిల్లా కార్యాలయంలోని వి.ఆర్. లోవున్న జీవి.చౌదరిను దొరవారి సత్రం ఎస్సైగా నియమితులయ్యారు. కొత్తగా నియమితులైన అధికారులు త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.